# అర్హులందరికీ సంక్షేమపథకాలు

## ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రభుత్వం అమలుచేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గోవర్ధనగిరిలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు అమలు కానున్నాయన్నారు. జాబితాలో పేర్లు లేని వారు ఆందోళనకు గురికావొద్దని, అర్హులుంటే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామసభలో జనగామ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఎంపిడిఒ గార్లపాటి శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శరత్, ఎస్ఐ దూదిమెట్ల నరేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 22 జనవరి, 2025 | పేజీలు : 06


## గర్భాలయంలో భక్తి పాట చిత్రీకరణపై

# ఆలయ అర్చకుడికి నోటీసు జారీ



### గర్భాలయంలో అనుమతి లేకుండా షూటింగ్ చేశారు

### ఆలయ ఇఒ మారుతి వివరణ

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి గర్భాలయంలో ఓ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మధుప్రియ భక్తి పాట చిత్రీకరణ వెలుగు చూడటంతో పలు విమర్శలకు దారి తీసింది. ఈ సందర్భంగా గర్భాలయంలో పాట చిత్రీకరణ సమయంలో విధుల్లో ఉన్న ఆలయ అర్చకుడు రామకృష్ణకు నోటీసు జారీ చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. బళ్ళారిలోని శృంగేరి పీఠాధిపతులకు ఆహ్వానం పలికేందుకు వెళ్ళిన సమయంలో ఓ ప్రైవేట్ సంస్థ వాడు శివరాత్రి భక్తి పాట చిత్రీకరణకు అనుమతి కావాలని తనను ఫోన్ ద్వారా సంప్రదించడంతో దేవస్థానం ఆవరణలో గాని గోదావరి నది వద్ద గాని చిత్రీకరించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని వారికి తెలిపినట్లు ఈఓ వివరించారు. గర్భాలయంలో పాట చిత్రీకరణకు పాల్పడిన సమయంలో అనుమతి విషయాన్ని ధృవకరించకుండా విధుల్లో ఉండి పాట చిత్రీకరణకు అవకాశం కల్పించిన ఆలయ అర్చకులు రామకృష్ణకు సంజాయిషీ నోటీసు జారీ చేసినట్టు తెలిపారు. దేవస్థానం తలుపులు మూసి భక్తులకు అసౌకర్యం కలిగించే విధంగా పాట చిత్రీకరించినట్లు మీడియా పరంగా వచ్చిన కథనాల్లో నిజం లేదని ఈ సందర్భంగా ఆలయ ఈఓ మారుతి వెల్లడించారు.



## గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లపై

# నిలదీసిన ప్రజలు

### గ్రామసభకు హాజరైన అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికపై గ్రామసభలో అధికారులను ప్రజలు నిలదీసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మంగళవారం మండలంలోని కూనూరు, జఫర్‌గడ్, ఓబులాపూర్, తమ్మడపల్లి ఐ గ్రామపంచాయతీ ఆవరణలో రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో జఫర్‌గడ్ గ్రామ ప్రత్యేక అధికారి ఈ నాలుగు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అర్హుల పేర్లను చదివి వినిపించారు. ఎవరైనా పేరు రాకపోతే మరలా అప్లై చేసుకోవచ్చన్నారు. దీంతో ప్రజలు కలగచేసుకుని అర్హులైన తమకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు రాలేదని అదనపు కలెక్టర్‌ను అడిగారు. దీంతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కలగచేసుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని రాని వారు మరలా అప్లై చేసుకోవాలన్నారు.అదేవిధంగా కూనూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని గ్రామసభలో ప్రజలు రచ్చరచ్చ చేశారు. దీంతో ప్రజలు బహిష్కరించి వెళ్లిపోయారు. మండల ప్రత్యేక అధికారి మనోహర్, గ్రామ ప్రత్యేక అధికారి, అగ్రికల్చర్ ఆఫీసర్ కరుణాకర్ రెడ్డి, మండల రెవెన్యూ ఆఫీసర్ అనిల్, మండల సర్వేయర్ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, ఏఈవో శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## గౌడన్నల రక్షణ కోసం

# కాటమయ్య కిట్లు



2 లో

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## స్కూల్ ఆటోను ఢీకొట్టిన ఆర్‌టిసి బస్సు

### ముగ్గురు విద్యార్థులకు గాయాలు

**ప్రజాపక్షం/లింగాలఘనపురం :** జనగామసూర్యపేట రహదారిపై ఆర్‌టిసి కాలనీకి సమీపంలో స్కూల్ ఆటోను ఆర్‌టిసి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా జనగామ ఏరియా హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం జనగామలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన పలువరు విద్యార్థులు జనగామలోని సెయింట్ మేరీస్ స్కూల్, ప్రైయివేట్ క్లాస్‌లకు వెళ్లి వస్తుంటారు. మంగళవారం సాయంత్రం విద్యార్థులతో ఆటో డ్రైవర్ నెల్లుట్ల వైపుకు వస్తుండగా తొర్రూరు డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు ఢీకొట్టింది. ఆటోలోని విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన వెళ్లి విద్యార్థులను హాస్పటల్‌కు తరలించారు. ఎస్ఐ శ్రావన్‌కుమార్ కేసు విచారిస్తున్నారు.

## సంక్షేమ పథకాల పట్ల ప్రజలు

# అపోహలు పడొద్దు



వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహలు పడొద్దు అని, ఇది నిరంతర ప్రక్రియ అని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు తరువాయి 2లో

# అసలైన లబ్ధిదారులకు ప్రాధాన్యత

భూపాలపల్లి ఎంఎల్ఎ జిఎస్ఆర్



**ప్రజాపక్షం/చిట్యాల :** ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రజా ప్రభుత్వంలో అర్హులైన అసలైన లబ్ధిదారులకే అందేలా చూస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని జూకల్, చల్లగరిగ గ్రామాలలో జరిగిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హుల ఎంపికకు సంబంధించి జరిగిన గ్రామ సభలల్లో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈనెల 26 నుండి ఈ నాలుగు పథకాలను ప్రారంభించనున్నదని, పథకాల అమలులో భాగంగా నిర్వహించే గ్రామ సభలలో గ్రామస్తులను, ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేయాలన్నారు. కొత్తగా ప్రారంభించబోయే నాలుగు పథకాలు ఓ అద్భుతమని, ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, తహశీల్దార్ నల్లబెల్లి హేమ, స్థానిక ఎఎంసి చైర్‌పర్సన్ ఉమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఎంపిఒ అయిత రామకృష్ణ, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన మండల మహిళా అధ్యక్షురాలు చిన్నబోయిన రేఖ భర్త, పార్టీ నాయకుడు బిన్నబోయిన రాజు ఇటీవల ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.

## డ్రైవర్లకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** పట్టణంలోని ఏకశిలా పబ్లిక్ స్కూల్లో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా టిటిఆర్‌ఎస్ఎంఎ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రోడ్ ట్రాన్స్‌పోర్ట్ శాఖ ఆధ్వర్యంలో జనగామ డివిజన్‌లో ప్రైవేట్ స్కూల్ బస్సుల డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రవాణా అధికారి జివిఎస్.గౌడ్ హాజరై రోడ్డు భద్రత విషయంలో అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. అనంతరం వారు డ్రైవర్లకు యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ఎంఎ జిల్లా అధ్యక్షుడు పప్పు వెంకట్ రెడ్డి, సీనియర్ కరెస్పాండెంట్, స్టేట్ ఇసి మెంబర్, ఏకశిలా స్కూల్ సెక్రటరి ఉపేందర్‌రెడ్డి, జిల్లా సెక్రటరీ విజయ్, ఉపేందర్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి నాలుగురోజుల జైలుశిక్ష

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి కోర్టు నాలుగురోజుల జైలుశిక్ష విధించిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ సృజన్ తెలిపిన వివరాల ప్రకారం సిబ్బందితో కలిసి ఈనెల 9వ తేదీన వెహికిల్స్ చెక్‌చేస్తుండగా రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన గొంగల్ల కృష్ణ అనే వ్యక్తి త్రిబుల్‌రైడ్‌లో రావడమే గాకుండా మద్యం సేవించారని అంతేగాకుండా పోలీసులతో దురుసుగా ప్రవర్తించాడన్నారు. వెంటనే అతనిపై కేసు నమోదుచేసి జనగామ కోర్టులో హాజరుపర్చగా జడ్జి అతనికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించారన్నారు. ఎవరు కూడా మద్యం సేవించి వాహనం నడుపకూడదని లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ

**ప్రజాపక్షం/టేకుమట్ల :** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల స్పెషల్ అధికారి శైలజ ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని పెద్దంపల్లి, పంగిడిపల్లి, అసిరెడ్డిపల్లి, బుర్నపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ల వద్ద ప్రజలు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సిబ్బంది సహాయపడాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రజల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడిఒ పనస అనిత, వ్యవసాయ అధికారి కల్యాణి, ఆర్ఐ సంతోష్, ఎపిఒ రాహుల్, కార్యదర్శులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జనగామ రూరల్ :** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాష షేక్ తెలిపారు. సంక్షేమ పథకాల అర్హుల ఎంపికపై నిర్వహిస్తున్న గ్రామ సభలు మంగళవారం ప్రారంభమయ్యాయి. శామీర్‌పేటలో జరిగిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ నెల 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే దరఖాస్తుల పరిశీలన జరిగిందని, జాబితాలో పేర్లు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డులు ఇవ్వడంతోపాటు అదనంగా చేర్పింపులు వంటివి చేయాలన్నారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, గ్రామసభల్లో ప్రవేశపెట్టి ఎంపిక చేస్తామన్నారు. ప్రజలు గ్రామసభల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## అర్హులకు న్యాయం చేయాలని గ్రామస్థుల ఆందోళన

**ప్రజాపక్షం, కమలాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలలోని ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న కొంతమంది పేర్లు మాత్రమే గ్రామ సభలో అధికారులు ప్రవేశపెట్టారని, మరికొంత దని మండలంలోని గూడూరు గ్రామసభలో గ్రామస్తుల అర్హత కలిగినప్పటికీ వారి పేర్లు నమోదు కాలేదని మండలంలోని గూడూరు గ్రామసభలో గ్రామస్తుల ఆందోళనకు దిగారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని శనిగరం, గూడూరు, దేశరాజుపల్లి, కన్నూరు గ్రామాలలో అధికారులు నిర్వహించిన గ్రామసభలలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, పలు అంశాలపై గ్రామస్థులకు అధికారులు వివరించారు. దీంతో మండలంలోని గూడూరు గ్రామంలో అర్హులకు సంబంధించిన పేర్లు గ్రామసభలో రానందున కొద్దిసేపు గ్రామస్తులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం నిరంతరం ప్రక్రియ కొనసాగుతుందని, ఎలాంటి అపోహలకు పోవాల్సిన అవసరం లేదని, జాబితాలో పేర్లు రానివాళ్ళు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని అర్హులకు ప్రభుత్వం అందించే పథకాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడిఒ బాబు, ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మొదలైన ప్రజాపాలన గ్రామసభలు

జాబితాలో పేర్లు లేవని దరఖాస్తుదారుల ఆందోళన

గ్రామ సభలో కొత్త దరఖాస్తులు స్వీకరించిన అధికారులు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంతోపాటు బొల్లోనిపల్లి, గాంధీనగర్, కొప్పూర్, కొత్తకొండ, రాంనగర్, రసూల్‌పల్లి గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. తొలిరోజు ప్రజాపాలన గ్రామసభలకు పెద్దసంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల కోసం సిద్ధం చేసిన జాబితాలోని పేర్లను అధికారులు చదివి వినిపించారు. కొంతమంది పేర్లు లేకపోవడంతో ఆయా గ్రామాల్లో అధికారులతో వాగ్వివాదం చోటుచేసుకుంది. ముఖ్యంగా రేషన్ కార్డుల జాబితాలో తమ పేరులేదని ప్రశ్నించారు. ఇటీవల నిర్వహించిన సామాజిక కుటుంబ సర్వే ఆధారంగా వచ్చిన రేషన్ కార్డుల జాబితా తయారైందని, ఆన్‌లైన్ పొరపాట్లతో పేర్లు రాకపోతే గ్రామ సభలో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను సర్వే చేసి వాటిని గ్రామసభ ద్వారా ప్రజల ముందుంచినట్లు అధికారులు తెలిపారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపిడిఒ వీరేశం, వ్యవసాయాధికారి పద్మ, పంచాయితీ కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పట్ల ప్రజలు అపోహలు పడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని 11వ డివిజన్ వార్డ్ సభలో నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు వార్డ్ సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ వార్డ్ సభలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు గతంలో మీసేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన ప్రభుత్వం దగ్గర ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఇంతేకాకుండా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని కూడా స్వీకరించి పరిశీలించడం జరుగుతుదని, అట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి లబ్ధి చేకూరుస్తామని అన్నారు. సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహలు పడొద్దని అన్నారు. అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, మొహమ్మద్ సమద్, మాడిశెట్టిరాజ్ కుమార్, గోల్కొండ సాంబయ్య, సయ్యద్ అజ్జర్, సృజన్, కమల్, శివ ఎం.సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటంతో.. రిపబ్లిక్ వేడుకలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి వేడుకలు జరుపుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగాల రామయ్య, మండల అధ్యక్షుడు మెరుగు శేఖర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాయంలో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్‌కు వినతిపత్రాన్ని అందించారు.

## గౌడన్నల రక్షణకు కాటమయ్య కిట్లు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** గౌడన్నల రక్షణకు కాటమయ్య కిట్ల పంపిణీ చేయడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలం ఎస్ఎం.కొత్తపల్లి గ్రామ శివారులోని సోలిపేట తాటి వనం (కల్లు మండువా) వద్ద భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 82 మంది కల్లు గీత కార్మికులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కాటమయ్య రక్షణ కిట్లని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గౌడన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో ఆకస్మికంగా ప్రమాదాలు జరిగి చనిపోవడం, శాశ్వత వైకల్యానికి గురికావడం జరుగుతుందని అన్నారు. ఇది గమనించిన సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వం దృష్టి సారించి, వారి భద్రత కొరకు సేఫ్టీ కిట్లను తయారు చేయించి వారి కులదైవం అయిన కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షణ కవచం పేరుతో గౌడన్నలకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఇఎల్‌టిఎంలో ప్రతిభ రాష్ట్రస్థాయికి ఎంపిక

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థిని ఆకుతోట అశ్విత ఇంగ్లీష్ లాంగ్వేజ్ పండిట్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఆంగ్లభాషలో వ్యాసరచన, డిబేట్ ఉపన్యాస పోటీల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని అశ్వితను ఉపాధ్యాయులు అభినందించారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసి మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం, బిళ్ళకంటి రాజేశ్వరరావు తల్లి బిళ్ళకంటి రమణమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారివారి కుటుంబాలను పరిమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. డి.కోటి, కె.రాజయ్య, ఎన్.రామకృష్ణ, బి.ఉపేందర్‌రావు, నేరెళ్ల శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య, టి.సాగర్, చిట్యాల సారయ్య, నేరెళ్ల చరణ్, పాల శంకర్, నాయకులు పాల్గొన్నారు.

# ఆశాల 10 కిలోమీటర్ల పాదయాత్ర

## ఫిక్స్‌డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని డిమాండ్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ భీమారం నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు పది కిలోమీటర్ల పాదయాత్రను నిర్వహించారు పాదయాత్రను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పాదయాత్ర భీమారం కాకతీయ యూనివర్సిటీ నయీమ్ నగర్ పబ్లిక్ గార్డెన్ అంబేద్కర్ సెంటర్, నక్కల గుట్ట, అదాలత్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు చేరుకుని గంటపాటు కలెక్టరేట్ ఎదుట బయట నుంచి ధర్నా చేశారు. లోపటికి వెళ్లడానికి ప్రయత్నం చేసిన ఆశాలను పోలీసులు అడ్డుకున్నారు. ధర్నాలో ఆశాలకు ఫిక్సడ్ వేతనం 18000 ఇవ్వాలని, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వారికి ఫిక్స్ వేతనం 18000 ఇస్తామని దానిని అమలు చేయకపోవడం సరైనది కాదని అన్నారు ఫిక్స్ వేతనం కోసం 2024 ఫిబ్రవరి 9న జులై 30న డిసెంబర్ 10న ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తే ఐఏఎస్ లతో కమిటీ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి సంవత్సరమైనా కాలయాపన చేస్తున్నారు తప్ప ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని ఆయన మండిపడ్డారు వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనైనా 18 వేల రూపాయల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి అసెంబ్లీలో తీర్మానం చేయాలని లేకపోతే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ బొట్ల చక్రపాణి, మెట్టు రవి, ఆశా యూనియన్ నాయకులు కే పద్మ, యాకూబీ, రజిత, సూర్యకళ, సంధ్య, ఈ శోభ, పద్మ, పుతిలీ, సిహెచ్ శ్రీవాణి, రమ, లీల, సుకన్య శ్రీలతలతో పాటు వందలాదిమంది ఆశాలు పాల్గొన్నారు.





## సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ : ఎంపిడిఒ లక్ష్మిప్రసన్న

**ప్రజాపక్షం / వేలేరు :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు నిరంతర ప్రక్రియ అని ఎంపిడిఓ లక్ష్మీ ప్రసన్న అన్నారు. మంగళవారం వేలేరు మండలంలోని బండతండ, గుండ్లసాగర్, మద్దెలగూడెం, కన్నారం, గొల్లకిష్టంపల్లి గ్రామాలలో అమలు చేయనున్న రైతుభరోస, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, ఆత్మీయ భరోస, కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు లబ్ధిదారుల ఎంపికకోసం ప్రజాపాలన గ్రామసభలను సజావుగా నిర్వహించడం జరిగిందని ఈసంక్షేపథకాలు నిరంతరం కొనసాగుతాయని అర్హులైన ప్రతిఒక్కరికి అందుతాయన్నారు కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న, ఎంఆర్ఒ కోమి, ఎంఇఒ చంద్రమౌళి, ఎంపిఒ విమల, పశువైద్యాధికారి నోముల రణధీర్‌రెడ్డి, ఆర్ఐ సురేందర్, డాక్టర్ నవీన్‌కుమార్, ఎస్సై ఎ.సురేష్ వివిధగ్రామపంచాయితీల కార్యదర్శులు అంగన్‌వాడి టీచర్లు, వైద్యసిబ్బంది,ఆశాకార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వివిధగ్రామాలప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా సఖీ కేంద్రం

**ప్రజాపక్షం/రాయపర్తి :** సఖి కేంద్రం మహిళలకు అండగా ఉంటుందని జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనిలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పని చేసే మహిళలపై అఘాయిత్యాలు జరిగినపుడు చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను సంప్రదించాలని సూచించారు. సమాజంలో బాల్య వివాహాల నిర్మూలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ పావని, సీఏ యాకయ్య, స్రవంతి, మంగమ్మ, సారమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక, నిరంతర కృషి, పట్టుదలలే అభివృద్ధికి సోపానాలు

### కజాంపురం దామోదర్ మోటివేషనల్

**ప్రజాపక్షం/కమలాపూర్ :** విద్యార్థులు ఒక చక్కటి ప్రణాళికతో పట్టుదలతో గమ్యం చేరే వరకు నిరంతరంగా కృషి చేయాలని అప్పుడే చక్కటి భవిష్యత్తు ఉంటుందని మోటివేషనల్ స్పీకర్, హన్మకొండ జిల్లా సిడబ్ల్యూసి సభ్యులు కజాంపురం దామోదర్ అన్నారు. కమలాపూర్ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే తపన ఉంటేనే వ్యక్తిగతంగా, మరోవైపు సహవిద్యార్థి కార్యక్రమాల పై ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ డిఎస్‌పి దామెర నర్సయ్య మాట్లాడుతూ.... విద్యార్థులు కాలం వృధా చేయకుండా విద్యపై దృష్టికేంద్రీకరించి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశయాలను ఆడియాశలు చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమానికి స్వర్ణలత అధ్యక్షత వహించగా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ కార్యదర్శి తేరాల యుగంధర్, కార్యవర్గ సభ్యులు మార్క రవీందర్ గౌడ్, లక్ష్మి నారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ డిఇ కుటుంబానికి సహాయం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఆదిలాబాద్ వాస్తవ్యులు ఇరిగేషన్ డిఈ బంధువులు భద్రాచలం దర్శనం ఆసియా ఖండంలోని అతి పెద్దదైన మేడారం సమ్మక్క సారలమ్మ దేవత దర్శనం కోసం వెళుతుండగా పస్రా, తాడ్వాయి గ్రామాల మధ్య వాహనం కోతిని తప్పించే క్రమంలో చెట్టును ఢీకొని గాయాల పాలయ్యారు. డిఈ బంధువులను బాదం ప్రవీణ్ వాహనంలో పస్రా చెక్ పోస్టు వరకు తీసుకొని వచ్చి 108 వాహనాన్ని పిలిచి గాయపడిన వారిని తరలించి మిగిలిన వారిని మరో వాహనం పిలిపించి వారి స్వంత ఊరు ఆదిలాబాద్‌కు పంపించారు. ఈ సందర్భంగా మానవత్వం చాటిన బాదం ప్రవీణ్‌ను ములుగు జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ బాదం ప్రవీణ్‌ను అభినందించారు.

## సిబ్బంది ఆరు నెలల వేతనం విడుదల

**ప్రజాపక్షం/నెక్కొండ :** గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలల వేతనం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి 2024 జూలై నుండి 2024 డిసెంబర్ వరకు ఆరు నెలల వేతనం సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది సిబ్బందికి విడుదల చేసిన వేతనంలో అధికారులు ఇతర అవసరాలకు వినియోగించ కూడదని లిఖితపూర్వకమైన ఆదేశాలు జారీ చేశారు.

## నెక్కొండ సిఐగా శ్రీనివాస్



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సన్నాయిల శ్రీనివాస్ మంగళవారం బాధ్యత స్వీకరించారు. శ్రీనివాస్ గతంలో సిరిసిల్ల జిల్లాలో డిసిఆర్బిలో పనిచేస్తూ బదిలీపై నెక్కొండ వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న చంద్రమోహన్ స్పెషల్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వరంగల్ కు వెళ్లిపోయారు.

## పోలీసు సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ

**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల సేవలపై ప్రజా అభిప్రాయ సేకరణ కై ఒక యాప్ విడుదల చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఒక పోస్టర్ను అతికించారు. అందులో ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్, ఈ చాలన్, పాస్‌పోర్ట్ ధ్రువీకరణ, ఇతర ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించుటకై ఒక పోస్టర్ ప్రతి పోలీస్ స్టేషన్లో అతికించారు. అందులో అన్ని వివరాలు పొందు పరుస్తూ స్కాన్ చేసి మీ అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా తెలపాలని, పోలీస్ శాఖ ఆదేశించింది. దీంతో ప్రజలకు పోలీసులపై ఉన్న అభిప్రాయం, సూచనలు, సలహాలు, తీసుకొని ఇంకా ప్రజలకు చేరువ కావాలనే ఉద్దేశంతో ఈ విధానాన్ని కొనసాగిస్తున్నారని పోలీసు వర్గాలు తెలిపాయి.




# విజయవంతమైన గ్రామసభలు

**ప్రజాపక్షం/నెక్కొండ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత కొద్ది రోజులుగా గ్రామాలలో టీముల ద్వారా నిజమైన పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ రైతు భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ ప్రక్రియలో గతంలో వారి అవసరాల కోసం ప్రజలు ఆన్లైన్లో కానీ, ఆఫ్లైన్లో కానీ, దరఖాస్తు చేసిన వివరాలు అధికారుల దృష్టికి వచ్చినవి, గ్రామ సభకు ముందు వరకు గ్రామపంచాయతీ సిబ్బందికి, కార్యదర్శులకు అవసరాల కోసం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు స్వీకరించి మొత్తం అర్హులను ఆయా గ్రామాలలో అధికారులు చదివి వినిపించారు. ప్రజలను ఏమైనా సందేహాలు, అభిప్రాయాలు, వ్యక్తం చేయొచ్చని తెలిపారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అలంకానిపేట, అప్పల రావు పేట, అమీన్ పేట, చంద్రుగొండ, చిన్న కొరుపోలు, గొట్లకొండ, నాగారం, పత్తిపాక, గ్రామాలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. మండలంలో సేద్యం కానీ భూములు ఇందిరమ్మ రైతు భరోసా కు అనర్హత గల 69 ఎకరాల 36 గుంటలు భూమి, ఈ ఎనిమిది గ్రామాలలో తేలిందని, అయ గ్రామ సభలలో ప్రజలకు వివరించగా ప్రజలు ఈ 69 ఎకరాల 36 గుంటల భూమికి ఇందిరమ్మ రైతు భరోసా ఇవ్వకూడదని ఏకగ్రీవంగా ఆమోదించారని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే ఒక వెయ్యి 887 రేషన్ కార్డులు, (ఇందులో గతంలో రేషన్ కార్డు ఉండి వారి సంతానం కుటుంబ సభ్యులు కార్డులో పేరు ఎక్కని వారు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు) ఉన్నారని, 2006 ఇందిరమ్మ ఇండ్ల కోసం, దరఖాస్తు చేసుకున్న రాని, అలాగే, 434 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు అర్హులుగా దరఖాస్తు చేసుకున్నారని, వీరి జాబితాను జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/కాజీపేట :** అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు అందిస్తామని, అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం కాజీపేట లోని 47,61 వ డివిజన్ వార్డ్ సభలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి నాలుగు పథకాలను అమలు చేయబోతుందని, ఈ పథకాల వివరాలు డివిజన్‌లో ప్రజలకు తెలియచేసి మీ అభిప్రాయాలను సేకరించడానికి ఈ వార్డ్ సభను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం దగ్గర ఉన్న వివరాల ఆధారంగా రేషన్ కార్డ్ లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడం జరుగుతుంది.ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని స్వీకరించి పరిశీలిస్తామని,కొత్తగా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ శ్రీ రజాలి, జక్కుల రవీందర్ 47 డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్, 61 డివిజన్ అధ్యక్షులు గజపాక రమేష్, మొహమ్మద్ అంకుష్ సాగరిక,, గొట్టిముక్కుల రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మానస మధు, ఇప్పా శ్రీకాంత్, మైసరపు సిరియల్ లారెన్స్,విజయభాస్కర్, కుమారస్వామి, గరిగే శివ, భానుచందర్, గౌస్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతాం

## ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గంలో మొదటి రోజు వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలో, వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలోని తొమ్మిదవ వార్డు యాదవ కమ్యూనిటీ హాల్లో ప్రభుత్వం నుంచే ఆరు గ్యారెంటీ పథకాలపై నిర్వహించిన శుభ కార్యక్రమంలో, లబ్దిదారులకు సీఎంఆర్, కళ్యాణ్ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించిన అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆంగోత్ అరుణ, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు మైన సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ పాల్గొన్నారు. ఎమ్మార్వో విజయ్ సాగర్, ఆఫీసర్, గ్రామ పంచాయతీ సెక్రటరీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ కర్ర మాలతి రెడ్డి, ఎద్దు శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల యూత్ అధ్యక్షుడు పత్తి భాను ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, గుట్టి శ్రీనివాస్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కౌన్సిలర్లు, మంచాల రామకృష్ణ, రవీందర్, సుధీర్, శ్రీలత మండల స్పెషల్ తదితరులు పాల్గొన్నారు.





## అర్హులందరికీ పథకాలు

### ప్రత్యేక అధికారి కరుణాకర్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు పథకాలను అర్హులందరికీ అందుతాయన్నారు. మంగళవారం అల్లాదుర్గం మండల కేంద్రంలో వెంకటేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభ లో ఆయన మాట్లాడుతూ, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి అన్నారు. ఎవరైనా దరఖాస్తులు పెట్టని వారు ఈ సభలో దరఖాస్తులు పెట్టుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో తహాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్ఐ సందీప్, కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజు కొనసాగుతున్న రిలే దీక్షలు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నస్కల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గత 11 రోజులుగా రిలేనిరాహార దీక్షలు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో సాంక్షన్ అయిన రోడ్డు నేటికీ నిర్మాణం లేదని విమర్శిస్తూ నస్కల్ గ్రామస్తులు నిజాంపేట మండల కేంద్రంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 11 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో సాంక్షన్ అయిన రోడ్డు నేటికీ మోక్షం లేకపోవడం ఏంటో అర్థం కావడం లేదన్నారు. ఈ రోడ్డు విషయమై సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న ఏలాంటి స్పందన లేదని వాపోయారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును ప్రారంభించాలని లేనిపక్షంలో తమ దీక్షను మరింత ఉద్రుక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెట్టు లింగం, దుబాసి సంజీవ్, బక్కన్న గారి నరేష్ గౌడ్, దొంతరమైన దుర్గయ్య, పాగాల ఎల్లం యాదవ్, ఆకుల రమేష్, గుడిసెట్టి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి : ఆర్‌డిఓ



**ప్రజాపక్షం/రేగోడ్:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి అన్నారు మంగళవారం రేగోడు మండలంలో ని కొత్వాల్ పల్లి చౌదర్పల్లి కొండాపూర్ మర్పల్లి పెద్దతండ వెంకటాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు మర్పల్లి గ్రామ సభలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి పాల్గొన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్వత ఉంటే గ్రామ సభలో నే దరఖాస్తు చేసుకోవాలని సుచించారు ఈ గ్రామ సభల్లో తాసిల్దార్ నరేష్ ఎంపిడీవో సీతారావమ్మ వ్యవసాయ అధికారి జావాద్ మండల సీనియర్ అసిస్టేట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేటలో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు మండల కోఆర్డినేటర్ సంపత్ కుమార్‌చే ఆపార్ జనరేషన్‌పై అవగాహన కల్పించడం జరిగిందని మండల విద్యాధికారి సత్యనారాయణ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు మండలంలో 5110 విద్యార్థులకు గాను 1337 మంది విద్యార్థులకు చేయడం జరిగిందని మిగతా విద్యార్థులకు కూడా ఆపార్ జనరేట్ చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి తెలియజేశారు. ఇందుకోసం తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆధార్ కార్డులు విద్యార్థుల వివరాలు తప్పుగా ఉన్నట్లయితే ఆధార్ సెంటర్‌కి వెళ్లి తప్పులు సవరించుకోవాలని సూచించారు. ఆపార్ అనేది ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీని సూచిస్తుంది. ఇది భారతదేశంలోని విద్యార్థులందరి కోసం రూపొందించబడిన ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ, 2020 కొత్త జాతీయ

# విద్యార్థులకు ఆపార్

### కేజీ నుంచి పిజీ వరకు వన్ నేషన్ వన్ స్టూడెంట్ కార్డు

విద్యా విధానానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రారంభించిన వన్ నేషన్, వన్ స్టూడెంట్ ఐడి కార్యక్రమం. ఇది విద్యార్థులకు జీవితకాల గుర్తింపు వ్యవస్థ, ఇది ప్రీప్రైమరీ విద్య నుండి ఉన్నత చదువుల వరకు అకడమిక్ పురోగతిని ట్రాకింగ్ చేయడానికి ఉపయొగపదుతుంది. ప్రతి విద్యార్థి విద్యా క్రెడిట్‌లు, సర్టిఫికెట్‌లను సురక్షితంగా నిల్వ చేసే డిజిటల్ రిపోజిటరీ అయిన అకడమిక్ బ్యాంక్ క్రెడిట్ (ఎబిసి) కి అనుసంధానించబడిన ప్రత్యేకమైన ఆపార్ ఐడిని అందుకుంటారు. అకడమిక్ క్రెడిట్ బదిలీ విద్యార్థులు పాఠశాలలను బదిలీ చేసినప్పుడు, భౌతిక బదిలీ సర్టిఫికేట్లు లేదా డాక్యుమెంటేషన్ అవసరాన్ని తొలగిస్తూ ఆపార్‌లో నిల్వ చేయబడిన డేటా సంస్థల మధ్య సజావుగా మారవచ్చు. స్వచ్ఛంద ఆధార్ అనుసంధానం: విద్యార్థులు తమ సమాచారాన్ని ఆధార్‌ని ఉపయోగించి ధృవీకరించడానికి ఎంచుకోవచ్చు. ఇది కేవలం ప్రమాణీకరణ కోసం మాత్రమే ఉపయోగించబడుతుంది. మైనర్‌ల కోసం, ఆధార్ ఆధారిత ధృవీకరణ కోసం తల్లిదండ్రుల సమ్మతి అవసరమన్నారు.

## నిరుపేదలకు న్యాయం చేయండి

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొనాయిపల్లి పిటి, కొండాపూర్ గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయము నందు గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. లబ్ధిదారుల ఎంపిక జాబితాలో ఉన్న పేర్లను చదవగానే ఒక్కసారిగా గ్రామస్తులంతా ఆందోళన చేశారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలని పేర్కొన్నారు.ఇష్టానుసారంగా అర్హులు కాని వారి పేర్లు రాస్తే ఊరుకునేది లేదని అధికారులతో ఘర్షణకు దిగారు. గ్రామస్తులకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికారులను ప్రశ్నిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ ఘర్షణ స్థలానికి చేరుకొని తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి గ్రామస్తులకు నచ్చజెప్పి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామస్తులు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలి

### బిఆర్ఎస్, బిజెపి నాయకులు డిమాండ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** అసలైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా అనర్హులకే ఇస్తున్నారని బిఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో డిప్యూటీ ఎమ్మార్వో షఫయోదిన్ పంచాయతీ కార్యదర్శులతో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి హాజరయ్యారు. బిఆర్ఎస్. బిజెపి. నాయకులు లబ్ధిదారుల ఎంపిక సరైంది కాదని సరైన ఎంపిక చేయాలి అని బతుకుదెరువు కోసం హైదరాబాద్ కు వలసలు పోయిన కూలీలకు కూడా రైతు భరోసా ఇవ్వాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. 202324 సంవత్సరంలో కంటిన్యూగా 20 రోజులు పని చేసిన కూలీలకు రైతు భరోసా వస్తుంది. ఉపాధి హామీలు పనిచేసిన లబ్ధిదారులను ఎంపిక చేశాం. మీరు కూడా ఎవరైనా ఉంటే దరఖాస్తులు ఇవ్వండి అని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ షఫీదిన్ బిఆర్ఎస్. బిజెపి నాయకులకు నచ్చజెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది. ప్రజాపాలన గ్రామసభ బ్యానర్‌పై ఎంపీ రఘునందన్ రావు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఫోటోలు పెట్టలేదంటూ గ్రామపంచాయతీ ముందు బ్యానర్ పట్టుకొని ధర్నా నిర్వహించి బ్యానర్‌ను చింపేసి కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. బిజెపి, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గ్రామ సభ కాదిది కాంగ్రెస్ సభలాగా నిర్వహిస్తున్నారని అధికారులు ఎంపీ, ఎమ్మెల్యే. ఫోటోలు బ్యానర్ పై పెట్టకుండా సభా ఎలా నిర్వహిస్తారు అని ప్రోటోకాల్ పాటించని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## కార్యకర్తలకే... కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు

### ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకే ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పథకాలకు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులను మాత్రమే గుర్తించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. తమ ప్రభుత్వ హయాంలో సకల జనులకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



వర్తింపజేసినట్లు గుర్తు చేశారు. పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పథకాలను మంజూరి చేయాలని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, కార్మికులు, ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా, సొంత లాభం మానుకొని రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ముందుకు సాగాలని హితవు పలికారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ప్రారంభమైందని, గ్రామాల్లో ఆ పార్టీ నేతలు తిరగలేని పరిస్థితులు నెలకొన్నట్లు వివరించారు.

## గతంలో ఎప్పుడైనా గ్రామ సభలు పెట్టారా?



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ ప్రజలు నియోజకవర్గ ప్రజలు ప్రతాప్ రెడ్డిని చీకొట్టినప్పటికీ అతనిలో మార్పు రాలేదని, స్వయం ప్రకటిత నేతగా ప్రతిరోజు గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిననని చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయడంలో అర్థం లేదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. మంగళవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన ఏ పార్టీలో అడుగుపెడితే ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజలు కేసీఆర్‌కు నమ్మి ఓటేస్తే పత్తా లేకుండా పోయినట్లు ఎద్దేవా చేశారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయినప్పటికి బాధితులను ఆదుకోని హరీష్ రావు, ప్రతాపరెడ్డి ఏ ముఖం పెట్టుకొని మాట్లాడుతున్నారని నిలదీశారు. ఏడాది దాటినా ప్రజల్లోకి రాని కెసిఆర్ ప్రభుత్వ సదుపాయాలు పొందుతుండగా, దమ్ముంటే ఆయనను బయటకు రప్పించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండడంతో ఆత్మరక్షణలో పడి వారు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే వారు జైలుకెళ్లడం ఖాయమని వివరించారు.

## 28న కబడ్డీ క్రీడాకారుల ఎంపిక



**ప్రజాపక్షం/పాపన్నపేట:** సీనియర్ మెన్ అండ్ సబ్ జూనియర్ బాల బాలికలకు కబడ్డీ క్రీడాకారుల ఎంపిక ఈనెల 28న పాపన్నపేటలోని హైస్కూల్ మైదానంలో ఉంటాయని మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి జిల్లా కార్యదర్శి పి.రమేష్, సీనియర్ అడ్వైజర్ ఎస్ గోపాల్, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులలో వయసుకు సంబంధం లేకుండా 85 కిలోల బరువు దాటకుండా ఉండాలన్నారు. సబ్ జూనియర్ బాల బాలికలకు 16 సంవత్సరాల లోపల వయసు, 55 కిలోల బరువు దాటకుండా ఉండాలన్నారు. అందరికీ ఆధార్ కార్డు బోనఫైడ్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ కబడ్డీ పోటీలలో ఎంపికైన వారు అదిలాబాద్ జిల్లాలో జరిగే పోటీలలో మార్చి 1న పాల్గొంటారన్నారు. అక్కడ ఎంపికైన వారు హర్యానాలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ అవకాశాన్ని కబడ్డీ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 9010735121, నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రామాయంపేట:** అనారోగ్యంతో మృతిచెందిన బాదిత కుటుంబానికి రామాయంపేట పట్టణానికి చెందిన జొన్నల బాలు అండగా నిలిచారు. ఇటీవల నిర్వహించిన ఆర్పిఎల్ క్రికెట్ టోర్నిలో ఆడిన ఆటగాళ్ల కుటుంబాలకు అండగా ఉంటానని ఇచ్చిన హామీ మేరకు ప్రీమియర్ లీగ్‌లో ఆడిన ఆడిన పేర్కర్ రాజేష్ సోదరుడు వినయ్ ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బాలు బాదిత కుటుంబాని 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు ఉమా మహేశ్, బసన్నపల్లి మల్లేశం, వెన్నెల కిరణ్, ప్రసాద్, వెంకట్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 12 గ్రామాలలో గ్రామసభలు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల పరిధిలోని 12 గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించినట్లు పాపన్నపేట ఎంపీడీవో విష్ణువర్ధన్ వెల్లడించారు. మంగళవారం పలు గ్రామాలలో వివిధ శాఖల అధికారులు ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సభలలో ఆన్లైన్లో నమోదైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ఈ ఆన్లైన్ లో నమోదు కాకుండా అర్హులైన వారి నుండి గ్రామ సభలలో దరఖాస్తులు స్వీకరించారు. అంతేకాకుండా రైతు ఆత్మీయ భరోసా, రైతు భరోసా స్కీము సంబంధించిన పేర్లను కూడా ఈ సభలలో దరఖాస్తు స్వీకరించమన్నారు. జనవరి 25 వరకు గ్రామ సభలలో దరఖాస్తులను తీసుకొని ఆన్లైన్లో అప్లోడ్ చేస్తామన్నారు. జనవరి 26 నుండి ప్రాసెస్ మొదలవుతుందన్నారు. ముద్దాపూర్ లో డిపిఓ యాదయ్య, పాల్గొనగా ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, ఏవో నాగ మాధురి, ఎంపీఈఓ పరమేష్, ఏఈఓ రజిత, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లపై నిలదీసిన ప్రజలు

## హాజరైన అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికపై గ్రామసభలో అధికారులను ప్రజలు నిలదీసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మంగళవారం మండలంలోని కూనూరు, జఫర్‌గడ్, ఓబులాపూర్, తమ్మడపల్లి ఐ గ్రామపంచాయితి ఆవరణలో రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో జఫర్‌గడ్ గ్రామ ప్రత్యేక అధికారి ఈ నాలుగు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అర్హుల పేర్లను చదివి వినిపించారు. ఎవరైనా పేరు రాకపోతే మరలా అప్లై చేసుకోవచ్చన్నారు. దీంతో ప్రజలు కలగచేసుకుని అర్హులైన తమకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు రాలేదని అదనపు కలెక్టర్‌ను అడిగారు. దీంతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కలగచేసుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని రానివారు మరలా అప్లై చేసుకోవాలన్నారు.అదేవిధంగా కూనూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కెటాయించారని గ్రామసభలో ప్రజలు రచ్చరచ్చ చేశారు. దీంతో ప్రజలు బహిష్కరించి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మనోహర్, గ్రామ ప్రత్యేక అధికారి, అగ్రికల్చర్ ఆఫీసర్ కరుణాకర్‌రెడ్డి, మండల రెవెన్యూ ఆఫీసర్ అనిల్, మండల సర్వేయర్ కరుణాకర్, పంచాయితి కార్యదర్శి రాజేశ్వర్, ఏఈవో శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

### లయన్స్ క్లబ్ సుబేదారి ప్రెసిడెంట్ డాక్టర్ వీణావాణి



**ప్రజాపక్షం/సంగెం:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని లయన్స్ క్లబ్ సుబేదారి ప్రెసిడెంట్ డాక్టర్ వీణావాణి అన్నారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ సుబేదారి ఆధ్వర్యంలో జిల్లా గ్యాట్ లీగల్ కోఆర్డినేటర్ పుట్ట హరికిషన్‌రెడ్డి, సహకారంతో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష రాసేందుకు ఉపయోగపడే ప్యాడ్లు, పెన్నులు, ఆల్ ఇన్ వన్స్ అందచేశారు. ప్రయివేటుకు ధీటుగా మార్కులు తెచ్చుకునేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని లయన్స్ క్లబ్ సుబేదారి ప్రెసిడెంట్ డాక్టర్ వీణవాణి కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మన్ సిరికొండ భాస్కర్‌రావు, పుట్ట హరికిషన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు పిండి ఆనంద్‌బాబు, ఓరుగల్లు హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకుడు మచ్చిక రాజుగౌడ్, టీమ్ సభ్యుడు మహ్మద్ రఫీ, ఉపాధ్యాయులు శ్రీధర్, పోల రవి, కుమార్, శివాజీ, అలువెలు మంగ, జయశ్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది గ్రామాల్లో గ్రామసభలు




**ప్రజాపక్షం/ధర్మసాగర్:** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలములోని ఎనిమిది గ్రామాల్లో ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోస, కోత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పైధర్మసాగర్, ధర్మపురం, మల్లక్‌పల్లి, ఎలుకుర్తి, ముప్పరం, నారాయణగిరి, తాటికాయల, గ్రామల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించ్చి లబ్దిదారుల పేర్లు అధికారులు చదివి వినిపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక ఆధికారి వినయ కృష్ణరెడ్డి ఐఏఎస్ గ్రామసభలో పాల్గొని ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం పెదలకు సంక్షేమా పథకాలు అందాలనే లక్ష్యంతో గ్రామసభల ద్వారా ఎంపిక చేయటం జరుగుతుందని అన్నారు.అర్హులై ఉండి కూడ లిస్టులో పేర్లు నామోదు కాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. హర్హులు కాకుండా లిస్టులో పేర్లు వచ్చాయని వారిని తోలగించి నిజామైన హర్హులకు ప్రభుత్వ పథకాలు ఇవ్వలని వివిధ రాజాకీయా పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు మల్లి సర్వే నిర్వహించి హర్హులను గుర్తివచటం జరుగుతుందని తెలిపరు ఈకార్యక్రామములో డిఆర్‌డివో మేన శ్రీను, ఆర్‌డివో రమేష్, తాహసీల్దారు. సదానందం, యంపిడివో అనిల్‌కుమార్ పంచాయతీ కార్యదర్శులు గ్రాస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని పాదయాత్ర

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఈ ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో జంగాలపల్లి నుండి పాదయాత్ర కలెక్టర్ కార్యాలయం వరకు 5 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఆఫీస్ ముందు ధర్నా చేసి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయం అధికారి రాజ్‌కుమార్‌కు అందించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇల్లు లేని ప్రతి ఆశాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఇతర అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. డిడబ్ల్యూహెచ్ఓ సంస్థ ఆశా వర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడా అందించింది. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ఆశాలను నేటికి గుర్తించడం లేదని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. లెప్రసి సర్వే డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుండెబోయిన రవిగౌడ్, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలాదేవి, చుంచు మంజుల, దేవి, సరిత, శాంతకుమారి, సత్యవతి, నాగమణి, రమాదేవి, కవిత, పాప, శ్రావ్య, శోభ, మాధవి, రజిత, చంద్రకళ, పూర్ణ, సౌజన్య, 350మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీత కార్మికుడి కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ చేయూత



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు మల్కపురం మహేందర్‌గౌడ్ (42) ఇటీవల తాటిచెట్టుపై నుండి కిందపడి మృతిచెందిన విషయం పాఠకులకు విధితమే. సమాచారం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో పేదరికానికి చెందిన బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం అందజేసి దాతృత్వం చాటింది. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య, కేవీఎన్ఆర్ స్థానిక వాలంటీర్లు నాతి గణేష్, బొడిగె అంజయ్యలు గౌడ సంఘాల నాయకులతో రఘునాథపల్లికి చేరుకుని మృతుని చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లెపు శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, బాల్నె రాజయ్య, కుర్ర రాజు, పుల్ల రవి, గైని శ్రీనివాస్, మల్కపురం లక్ష్మయ్యగౌడ్, సమ్మయ్య, లక్ష్మినారాయణ, దుబ్బాక నాగేష్, శ్రీకాంత్, యాదగిరి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## 66వ డివిజన్‌లో ప్రజా పాలన కార్యక్రమం

**ప్రజాపక్షం/హాసన్ పర్తి :** గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండలం 66వ డివిజన్ లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 66 వ డివిజన్లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో 66 డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, హాసన్ పర్తి సిఐ వి చేరాలు, ఏఈఓ కల్పన సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, మున్సిపల్ ఆర్ ఐ సునీల్, వార్డ్ ఆఫీసర్ రాజు, 66 వ డివిజన్‌అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వింజమూరు వెంకటేశ్వర్లు, జన్ను రవీందర్, తాల్ల మధు, పల్లె అనుష, బస్కురి వాణి, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, మాజీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, శీలం రమేష్ కనపర్తి రాజు, గొర్రె కిరణ్, వేల్పుల సంపత్, పెద్దమ్మ నరసింహారావు, బిగులా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ



**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామనికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసి మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం, బిళ్ళకంటి రాజేశ్వరరావు తల్లి బిళ్ళకంటి రమణమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి వారి కుటుంబాలను పరిమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అదే గ్రామంలో గట్టు రవి తల్లి నర్సమ్మ కాలుకు ఆపరేషన్ కాగా అనారోగ్యంతో ఉండగా అక్కడికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దొడ్ల కోటి, కొలిపాక రాజయ్య, నేరెళ్ల రామకృష్ణ, బిళ్లకంటి ఉమేందర్ రావు, నేరెళ్ల శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య, తోట సాగర్, చిట్యాల సారయ్య, నేరెళ్ల చరణ్, పాల శంకర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన వీరన్న మృతిచెందడంతో ఆ కుటుంబానికి ప్రగతి పరపతి సంఘం తరుపున బాధిత కుటుంబానికి మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవ అద్యక్షుడు మొలుగూరి యాకయ్య మాట్లాడుతూ చెన్నూరు గ్రామంలో ఉన్న ప్రగతి పరపతి సంఘంలో వీరన్న సభ్యునిగా ఉండి మృతిచెందడంతో ఆ సంఘం తరుపున రూ.10వేల ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎ.వెంకన్న, యాకన్న, శ్రీనివాస్, యాకన్న, కొమురయ్య, వెంకన్న, శ్రీశైలం, భోజయ్య, వెంకన్న, అంజయ్యలు పాల్గొన్నారు.

## దీప్తి జీవాంజీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు




**ప్రజాపక్షం/ పర్వతగిరి:** పారా ఒలంపిక్ అథ్లెటిక్స్‌లో 3వ స్థానం సాధించి ఇటీవల రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డు అందుకున్న పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవాంజీకి మరో అవార్డు తెలంగాణ గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ అవార్డు, రూ. 2 లక్షల నగదు, జ్ఞాపికకు ఎంపికై ఈనెల 26న గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్న దీప్తి జీవాంజికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు.

## పదోతరగతి విద్యార్థులకు స్టడి మెటీరియల్ పంపిణీ




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం బాలికల ఉన్నత పాఠశాలలో జికెఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు ఆన్ ఇన్ వన్ స్టడి మెటీరియల్ పంపిణీ చేశారు. గుగులోతు కౌసల్య లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఎడ్యుకేసనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి చొరవతో ఈ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం గుగులోత్ లక్ష్మణ్‌రావ్ నాయక్ మాట్లాడుతూ నెల్లికుదురు రత్తిరాం తండా నివాసి గుగులోత్‌జగన్ తన తల్లిదండ్రులు గుగులోత్ కౌసల్య లక్ష్మణ్ పేర్ల మీద జికెఎల్ ఫౌండేషన్ స్థాపించి అమెరికాలో ఉండి ఇక్కడ విద్యార్థులకు సహకారం అందించడం చాలా గొప్ప విషయమని అభినందించారు.ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని నూరుశాతం ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సహకారం అందించాలనే సంకల్పంతో ఈ ఫౌండేషన్ స్థాపించడంజరిగిందన్నారు. ఈ సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చుకుని మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జికెఎల్ఎఫ్ ప్రతినిధులు భూక్య సంధ్య, చెదుపాక యాకయ్య, స్ఫూర్తి సభ్యులు ఎన్ ఉపేందర్‌రెడ్డి, బి. వెకట్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు వై.గాయత్రి, టి.వనజ, విజయలక్ష్మి, పల్లవి, లావణ్య, శ్రీలత, సునీత, నాగలక్ష్మి, బి.శంకర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

### ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

ప్రజాపక్షం/దంతాలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగ ప్రవేశపెటిన 4 పథకాలు ఇందిరమ్మ ఇంళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, లాంటి పథకాలను జనవరి 26 నుంచి ప్రారంభం అవుతాయని ప్రభుత్వ విఫ్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ తెలిపారు.ప్రభుత్వం ప్రవేసపెటే వివిధ పథకాలను ఎప్పటినప్పుడు ప్రవేశపేడుతుందని అర్హులైన వారు అందొళ్లన చెందవద్దని అయన తెలిపారు.మగళవారం నుంచి మండలంలో గ్రామసభలు జరుగుతండడంతో గున్నేపల్లి గ్రామంలో పాల్గోని అయన మాట్లడారు.పజలు ప్రతిపక్షల మటాలు నమ్మవద్దన్నారు.గత 10 సంవత్సరాలు పాలించి ఎవకటైన రెషన్ కార్డు అందించిదా అని ప్రశ్నించారు.ప్రజల సమస్యలను పరిష్కరించేది కాంగ్రెస్, పార్టీ మాత్రమేనాన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిస్ చెర్మెన్ సంపేట రాము, తొర్రూర్ మర్కెట్ కమిటి వైస్ చెర్మెన్ గుగులోతు భట్టునాయక్, తండ చిన్న రాములు, మద్దుల మదుకర్, కోమ్మినేని సతిస్, నేమతి యకయ్య, హరికృష్ణ, ఎరుకోండ యకయ్య, కారుపోతుల అనిల్, గందసిరి లక్ష్మయ్య, రమేష్, తదితరులు పాల్గోన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తం

## సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ




**ప్రజాపక్షం/ సిద్ధిపేట ప్రతినిధి** : బ్యాంకుల్లో సిసి కెమెరాలు 360 డిగ్రీలు కవరయ్యేవిధంగా పెట్టుకొని ప్రతి రోజు మానిటరింగ్ చేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ అన్నారు. బ్యాంకుల్లో సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలన్నారు. బ్యాంకుల్లో ఏ సంఘటన జరిగిన అలారం సిస్టమ్ పనిచేసేవిధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకుల్లో ఏదైన ఘటనలు జరిగితే కేసుల పరిశోధనకు బ్యాంకు అధికారులు సహకరించాలని సిపి సూచించారు. మంగళవారం సిద్దిపేట సిపి కార్యాలయంలో బ్యాంకు మెనేజర్లు, రీజినల్ మెనేజర్లతో బ్యాంకుల అంతర్గత భద్రత, ఎటిఎం భద్రత, సిసి కెమెరాల పనితీరుపై సిపి అనురాధ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి అనురాధ మాట్లాడుతూ ప్రజలు దాచుకున్ననగలు, డబ్బులు కాపాడుకోవటానికి సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. బ్యాంకుల్లో ఉన్న కిటికీలు, డోర్స్ స్ట్రాంగ్ రూంలను 10 రోజులకోకసారి వాటి పనితీరు పరిశీలించి తనిఖీ చేయాలన్నారు. సిద్దిపేట జిల్లాలో 160 బ్యాంకుల్లో పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పగలు, రాత్రి సమయాల్లో పోలీసు అధికారులు రోజుకు రెండు సార్లు బ్యాంకును తనిఖీ చేసేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. సిసి కెమెరాలు బ్యాంక్ ఇన్‌సైడ్, అవుట్ సైడ్, మెయిన్ రోడ్డు పై ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏదైన సంఘటన జరిగితే నేరస్తులను పట్టుకోవటానికి బాగ ఉపయోగపడుతాయని సూచించారు. బ్యాంకు మెనేజర్లు సంబంధిత ఎస్‌ఐలు, సిఐ, డిఎస్పీ,ఏసిపిల నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏదైన సంఘటన జరిగిత త్వరగా సమాచారం ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలన్నారు. మెయిన్ బ్రాంచీ నుండి ఇతర బ్రాంచీలకు డబ్బులు తీసుకొని వెళ్లెటప్పుడు అన్ని సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉండే ఎటిఎంలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి బ్యాంకుకు జియో ట్యాగింగ్ చేయటం జరిగిందన్నారు. బ్యాంకు అధికారులు, సిబ్బంది నూతన టెక్నాలజీతో వచ్చిన అలారంను పెట్టుకోవాలన్నారు. డిజిటల్ అరెస్టు అనేది లేదన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ హరిబాబు, సైబర్ క్రైమ్ ఏసిపి శ్రీనివాస్, రామకృష్ణ , జిల్లాలోని బ్యాంకు మెనేజర్లు,రీజియన్ మెనజర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు పథకాలు అమలు

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




**ప్రజాపక్షం/కంది** :కంది మండల చేరియాల గ్రామంలో రైతు భరోసా ,ఇందిరమ్మ,ఇండ్లు , రేషన్ కార్డు ,ఇందిర్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలు అమలుపై ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.తహసీల్దార్,విజయలక్ష్మి ,ఇతరఅధికారులుపాల్గొన్నారు.

## మొదటి రోజు నాలుగు పథకాలపై గ్రామ సభలు

### నందగోకులంలో రసభస గ్రామసభ



**ప్రజాపక్షం/నిజాంపేట్** : నిజాంపేట మండల పరిధిలోని నందగోకులం గ్రామంలో మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు ప్రభుత్వం ప్రతిష్టించబోయే నాలుగు పథకాల ప్రజల మధ్య పెట్టి ప్రజల అభ్యంతరాలు సేకరించాలన్న నిర్ణయం మేరకు నందగోకులం గ్రామంలో మండల స్థాయి అధికారుల సమక్షంలో గ్రామసభ నిర్వహించగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చదివి వినిపించగా ప్రజలు ఆ సమాచారాన్ని విస్మరిస్తూ గ్రామ సభలో గొడవకు దారితీసింది. తదనంతరం అధికారులు మాట్లాడుతూ, సభలో చదివిన అంశాలు తాత్కాలికం మాత్రమే అని అభ్యంతరాలు ఉంటే మీ మీ సొంత దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ భాగ్యలక్ష్మి, స్పెషల్ అధికారి వినయ్, ఎంపీడీవో రాజిరెడ్డి, వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి, ఏఈఓ శ్రీలత ఆయా గ్రామాల సెక్రటరీలుగ్రామప్రజలకుతదితరులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల్లో నిరుపేదలకు దక్కని చోటు..!



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట** : ప్రజా పాలన ద్వార తెలంగాణ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా అధికారులు సమన్వయంతో సర్వే నిర్వహించాలని పదేపదే సూచించిన, కిందిస్థాయిలో అందుకు విరుద్దంగా ప్రభుత్వ పథకాల్లో నిరునేదలకు మాత్రం చోటు దక్కలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇలా అన్ని పథకాల్లో అనర్హులకే చోటు దక్కిందని, నిరుపేదలకు మాత్రం చోటు దక్కలేదని ప్రజలు ఆరోపించారు. సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట మండల కేంద్రంతో పాటుగా జాలపల్లి, కొండాపూర్, మద్దూరు మండల కేంద్రంలో ప్రత్యేక అధికారులు మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ధూల్మిట్ట మండల కేంద్రంలోని గ్రామపంచాయితీలో ధూల్మిట్ట తహశీల్దార్ సింహాచలం మధుసూదన్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాల్లోని పేర్లను చదివి వినిపించారు. జాతీయ ఉపాధిహామీ పథకం ద్వార పూర్తిగా వ్యవసాయ భూమిలేని నిరుపేదలు 2023 నుండి 2024 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి పనిచేసిన నిరుపేద కూలీలను గుర్తించి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వార లబ్ధిదారులను గుర్తించాల్సిన అధికారులు వారి ఇష్టానుసారం ఒకే ఇంట్లో ఐదుగురు సభ్యులను లబ్ధిదారులను ఎంపికచేయడంపై సర్వే తూతూ మంత్రంగానేనా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సామాజిక వేత్త సుదరగిరి భాస్కర్ మాట్లాడుతూ... ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాల్సిన సర్వేలో అనేక పొరపాట్లకు తావిస్తూ... చేసిన జాబితాపై అభ్యంతరం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులకు, వివిధ పార్టీల ప్రతినిధులు, తాజా మాజీ సర్పంచ్‌లు, అగ్రికల్చర్ అధికారులు, మండల గిర్దవరి రవీందర్, ఏఈఓలు రాధిక, అనూష, గ్రామ పంచాయితీ కార్యదర్శి సిద్దేశ్వర్, గ్రామ ప్రజలు తదితరులు హాజరైనారు.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాల పట్ల అప్రమత్తం

### తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి** :మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసగాళ్లు పన్నిన ఉచ్చులో పడోద్దని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక చేసింది . ఈ సందర్భంగా సైబర్ సెల్ డియస్పీ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో శికా గోయల్ ఆదేశానుసారం తెలంగాణలోని వివిధ జిల్లాలో క్రిస్టో కరెన్సీలు, వ్యవసాయ దుస్తువుల, మూలికలు, ఆరోగ్యం, గృహపకరణాలు వంటి ఉత్పత్తులను అ మ్మ డం అనే ముసుగులో అమాయక పెట్టుబడి దారులను లక్ష్యంగా చేసుకుని పిరమిడ్/ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాల విపరీతంగా పెరుగుతన్నాయని సైబర్ మోసగాళ్లు వాస్తవమయం లేని రోజు వారీ ఆదాయం , కొత్త సభ్యులను చేరుస్తూ గొలుసు వ్యాపారంలోనికి తీసుకు రావడం కమీషన్లు ఇస్తామని హామి ఇస్తున్నారు. బాధితులను పోంజి పథకాలలోకి ఆకర్షిస్తూ అమాయక ప్రజలను సైబర్ బాధితులుగా మారుస్తున్నారు. ఇలాంటి మల్టీ లెవెల్ మార్కెంటింగ్ వ్యాపారాలకు దూరంగా ఉండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా హెచ్చరించడం జరుగుతుందన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి మీ చుట్టూ ప్రక్కల ఏదైనా మోసం జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయండి లేదా 1930 హెల్ప్ లైన్ , wwwcybercrime.gov in , సైబర్ ప్రాడ్ రిజిస్ట్రీ వాట్సాప్ నంబర్ 8712672222 లో సమాచారం ఇవ్వండి.

## ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభాకర్

**ప్రజాపక్షం/ కొండాపూర్** : మండల పరిధిలోని సిహెచ్ కోనాపూర్ గ్రామ శివారులో క్రికెట్ స్టేడియం గ్రౌండ్లో ఐ మాక్స్ లైట్లను మంగళవారం సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్ ప్రారంభించారు. స్టేడియం గ్రౌండ్ నిర్వాహకులు హైమద్, ఎమ్మెల్యేను శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు విఠల్ బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాండురంగం సంతోష్ రెడ్డి, నాగేష్, ముదిరాజ్ జయరాములు ,వీరేశం ,శ్రీనివాసచారి, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోండి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

**ప్రజాపక్షం /హుస్నాబాద్**:లిస్టులలో పేరు లేని వారు అర్హులైన పేదవారు వార్డు సమావేశాల్లో తమ పేరు లేకుంటే మరో మారు దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి ప్రజలకు సూచించారు. మంగళవారం వార్డుల సభలు ద్వారా సమావేశాలు ఏర్పటు చేసి లబ్దిదారుల ఎంపిన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాలకు ఆయన హజరై పలు వార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రె స్ ప్రభుత్వం అధికారం చేసట్టిన తరువాత ఇల్లు లేని నిరుపేదలు, రేషన్‌కార్డు లేని వారు, దరఖాస్తుల ద్వారా వినతులను స్వీకరించా రు. అందులో వార్డుల వారిగా సర్వే జరిపి లబ్దిదారులను లిస్టు త యారు చేసి అందులో పేదలను గుర్తించి వారి వివరాలను వార్డుల వారిగా ఎంపిక చేసే కార్యక్రమంలో బాగంగా మంగళవారం వార్డు లో సమావేశాలు ఏర్పటు చేసినట్లు తెలిపారు. అందులో ప్రతి వార్డుల్లోను చాల మందికి తమ పేర్లు లేక పోవడంతో తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. గతంలో దరఖాస్తులు చేసుకునకున్నా వారు పేరు లేని వారు మల్లి దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు. ముస్సిపల్ వైస్‌చైర్మెన్ అనితరెడ్డి, వార్డు అధికారులు పాల్గోన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలి

### బిఆర్ ఎస్ నేత మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం /హుస్నబాద్**: ఇల్లు లేని ప్రతి పేదవాడికి అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు , రేషన్‌కార్డు ఇవ్వాలని బిఅర్ ఎస్ పార్టీ అధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక మరియు వార్డు వారిగా సమావేశాలు నిర్వహించింది . ఈ కార్యక్రమంలో ఆయన పలు వార్డులల్లో సమావేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాలయాపన చేస్తుందని అరోపించారు. ప్రజాపాలన పేరిట సభలు నిర్వహించి పేదల నుండి దరఖాస్తులను స్వీకరించి ఏడాది గడిచిన నేటికి అతి గతలేదని అరోపించారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను యెంట్రీ చేకుండ చాల మంది పేదల పేర్లను వదిలేశారని ఒకోక్క వార్డులో దాదాపు మూడు వందల మంది పేదలు దరఖాస్తులు చేసుకుంటే అందులో సగం కూడ నమోదు కాలేదని తీవ్రంగా అగ్రహించారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏదాది గడిచి పోయిన నేటికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పూర్తిగా నేరవేర్చలేదని అరోపించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకుంటే బిఅర్ ఎస్ పార్టీ వైపు నుండి అందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.

## పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి**:పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణ సాధించెలా కృషి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ వద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలాల ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వయించారు. కలెక్టర్ మాట్లాడుతూ విజయోస్తు కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన, స్టడీ అవర్స్‌లో అన్న సబ్జెక్ట్‌పై పూర్తిస్థాయి విద్యార్థులచేత సాధన చేయించాలని, ప్రతి రోజు స్లిప్‌టెస్ట్‌లను నిర్వయించాలని, విద్యార్థులు రాణించేందుకు అదనపు కృషి చేయాలన్నారు. వసతి గృహాల్లోని వార్డెన్లు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 3వ తేదిన అన్ని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వయిస్తామని, ఉపాధ్యాయులు, విద్యార్థులు నిత్యం బడికి హాజరు కావాలని, సమయపాలన ఖచ్చితంతా పాటించాలన్నారు. బడి బయట పిల్లలను ఎక్కవ సంఖ్యలో గుర్తించాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్, ఆశా, ఎఎన్‌ఎంలతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలని, పంచాయతీ నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. ఈ నెల 25 వరకు బాలల సంక్షేమ కమిటీల సమావేశాలు, వార్డు కమిటీలు సమావేశాలు ప్రణాళిక బద్దంగా చేపట్టాలి.పాఠశాల స్థాయిలో కాంప్లెక్స్ మీటింగ్‌లు ఏర్పాటు చేసి సబ్జెక్ట్‌ల వారిగా వెనకబడిన విద్యార్థులకు మరింత మెరుగైన ఫలితాలు సాధించే విధంగా చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, జీసీడిఓ గౌసియాబేగం, పాఠశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.